పెన్ పవర్
ప్రకాశం
బాపట్ల । । నెల్లూరు



## సామాజిక పెంషన్ల పై ప్రభుత్వ విచారణ

# అనర్హుల ఏరివేత సబబే..

హా
స్వాగతిస్తున్న ప్రజలు
ఎమ్మెల్యే కుదదృష్టి పెట్టాలి
అనర్హులను తొలగించి అర్హులైన
లభ్ధిదారులకు లబ్ది చేకూర్చాలి

**గిద్దలూరు పెన్ పవర్ జులై 7**

గిద్దలూరు నియోజకవర్గంలో అధికులు దొంగ సర్టిఫికెట్లను పెట్టి వికలాంగుల పెంషన్ల ను పొందుతున్నారు కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా కూడా 2లక్షల పైగా దొంగ వికలాంగుల సర్టిఫికేట్ పెట్టి అరులు కానివారు వికలాంగుల పెంషన్ల ను లబ్ది పొందుతున్నారని ప్రభుత్వం గుర్తించి విచారణ సిపాట్టనుంది నకిలీ సర్టిఫికేట్ వలన ప్రభుత్వం పై పెను భారం పడుతుంది కాకుండా అసలైన లబ్ధిదారులకు న్యాయం చేకూరటం లేదనే విమర్శలు

తరువాయి 4లో..



# రోడ్డెక్కిన చెత్త సేకరణ వాహనాలు

సమ్మె విరమించిన స్వచ్ఛభారత్ కార్మికులు.
అధికారుల హామీతో విధుల్లో చేరిన టెండర్ కార్మికులు.
చెత్త తొలగింపు కార్యక్రమంలో మునిగిన పారిశుధ్య కార్మికులు.
హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు.
టెండర్ కార్మికులకు కూడా వెంటనే వేతన బకాయిలు చెల్లించాలని,
జాప్యం జరిగితే తిరిగి సమ్మెబాట పడతామని
స్వచ్ఛభారత్ కార్మికుల హెచ్చరిక

**కొమరోలు పెన్ పవర్ జూలై 7**

గత ఐదు రోజులుగా సమ్మెబాట పట్టిన పారిశుధ్య కార్మికులు ఆదివారం ఉదయం సమ్మె విరమించి నిధులను చేరడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొమరోలు గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులు, టెండర్ పారిశుధ్య కార్మికులు తమకు చెల్లించవలసిన వేతన బకాయిలు నిలిపివేశారనే కారణంతో ఈనెల

తరువాయి 4లో..



## గిద్దలూరు నూతన ఎమ్మెల్యేకు సమస్యల తోరణంతో

# స్వాగతం పలుకనున్న ప్రజలు

సోమవారం కొమరోలు మండలంలో
పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి.
కొమరోలు మండలంలోని సమస్యలను
వివరించేందుకు సిద్ధంగా ఉన్న ప్రజాప్రతినిధులు ప్రజలు.
అర్థాంతరంగా నిలిచిపోయిన షాది ఖానా
మినీ స్టేడియం, బీసీ భవనం.
ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నోచుకోని కొమరోలు.
కార్యరూపం దాల్చని 30 పడకల ఆసుపత్రి కల.
లేడీ డాక్టర్ లేక ఇబ్బంది పడుతున్న మహిళా రోగులు.
అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థయ
అభివృద్ధికి నోచుకోని చెరువులు.
కొమరోలు పబ్లిక్ మరుగుదొడ్లు లేక
ఇబ్బందులు పడుతున్న మహిళా ప్రయాణికులు.
ఫోర్ వే గా అభివృద్ధికి నోచుకోని ప్రధాన
కడప అమరావతి హైవే రోడ్డు.
శీతల గిడ్డంగులు లేక
ఇబ్బంది పడుతున్న రైతులు.
మాంసం చేపల విక్రయాలకు
ప్రత్యేక మార్కెట్ సౌకర్యం లేక అవస్థలు
పడుతున్న విక్రయ కొనుగోలు దారులు
నిరుపయోగంగా ఉంటున్న
ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులు.
జనాభా పెరిగిన పెరగని
రేషన్ షాప్ దుకాణాలు.

తరువాయి 4లో..







## గ్రామ పంచాయతీ కార్యాలయంలో

# ఏమి జరుగుతుంది... ?

ఎవరి ఆనందం, లాభం కోసం ఎం బుక్ లు తస్కరణ..?
గుమాస్తా గదికి సర్పంచ్ రెండవ తాళం ఎందుకు వేశారు..?
రికార్డ్ తారుమారు కోసమే గుమాస్తా గదికి పంచనామా డ్రామా నా?
అవినీతి గుట్టు రట్టు న్యాయం కోసమే పోలీస్ లను ఆశ్రయించిన సింగరాయకొండ గ్రామ సర్పంచ్
ఉన్నతాధికారులకు ఫిర్యాదు ఃశాఖా పరమైన విచారణతో పాటు ఎసిబి దర్యాప్తు చేపట్టాలని కోరిన సర్పంచ్

**సింగరాయకొండ పెన్ పవర్, జులై 7:**

గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పన,అభివృద్ధి, రోడ్లు, డ్రైనేజీ, వంటి పనులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టిన పనులు, లెక్కలు బిల్లుల చెల్లింపులు ఎప్పటి కప్పుడు వివాదాస్పదం అవుతున్నాయి. అలాంటి సంఘటనలకు ప్రకాశం జిల్లా సింగరాయకొండ మేజర్ గ్రామ పంచాయితీలో దశాబ్ద కాలంగా చోటు చేసుకుంటూనే ఉంది. ప్రత్యేకించి గ్రామ పంచాయితీ పరిధిలో సిబ్బంది, అధికారుల చేతి వాటం, ఇంజనీరింగ్ పనుల కి సంబంధించి అధికారుల విచారణ లో ఆర్థిక అవకతవకలు వెలుగు చూశాయి. ముగ్గురు గ్రామ పంచాయితీ కార్యదర్శులు అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని అధికారులు, సిబ్బంది విచారణ లో బయట పడ్డాయి. దానితో శాఖాపరంగా బదిలీ లయితే చేశారు గానీ వారి పై ఎటువంటి రికవరీలు గానీ, క్రిమినల్ చర్యలు గానీ లేక పోవడం తో ఎవరి స్థాయిలో వారు అడ్డంగా ఆర్థిక అవకతవకలకు పాల్పడు తూ వివాదాస్పదం అవు తున్నారు. తాజాగా గ్రామ పంచాయితీ కార్యదర్శి తాత్కాలిక బిల్ కలెక్టర్ ద్వారా వారి మొబైల్ కి లబ్ది దారుల నుండి నగదు బదలీ చేయించుకున్న సంఘటన మండల జిల్లా స్థాయి అధికారులు యంత్రాంగానికి తల నొప్పిగా మారింది. విధి నిర్వహణలో కార్యాలయ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సందర్భంగా బిల్ కలెక్టర్ ల ద్వారా వారి మొబైల్ కి డబ్బు వేయించి తిరిగి తన ఖాతా లోకి బదిలీ చేయించుకున్న వివాదం ఉన్నత అధికారుల దృష్టికి పోవడం విచారణ చేపట్టడం జరిగింది. ఈ వివాదం ఇలా ఉండగా మరో వైపు శనివారం గ్రామ పంచాయితీ కార్యాలయం లో వినూత్న సంఘటన చోటు చేసుకుంది. పంచాయితీ కార్యదర్శి పై జరుగుచున్న విచారణకి

తరువాయి 4లో..



మరుగుదొడ్లు,
తాగునీటి వసతి తప్పనిసరి
ఉచితంగా వాహనానికి గాలి

# పెట్రోల్ బంకుల్లో.. ఇవి ఉచితం!

**కందుకూరు పెన్ పవర్, జూలై 7:**

సాధారణంగా మనం పెట్రోల్ బం కులకు వెళ్లి వాహనానికి పెట్రోలు కొట్టించుకుని వెళ్లిపోతూ ఉంటాం. అక్కడ కేవలం పెట్రోల్ మాత్రమే దొరుకుతుందని భావిస్తాం. అయితే అక్కడ మరిన్ని సేవలు పొందే అవకాశమూ ఉంది. అవి కూడా నిబంధనల మేరకు మనకు అందిం చాలి. ఇప్పటికే పెట్రోల్, డీజిల్ ధరలు సెంచరీ దాటేశాయి. వీటి ధరలు పెరిగినప్పుడల్లా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించే పన్నులపై ప్రజల్లో చర్చ జరుగుతుంది. ప్రతి లీటరు వ్యాట్ రూపంలో చెల్లిస్తున్న రుసుముతో వినియోగదారులకు బంక్ లో యజమానులు సౌకర్యాలు కల్పించాలి. వీటి గురించి చాలామందికి తెలియదు. ఒకరిద్దరు నిబంధనల గురించి ప్రశ్నిస్తే నిర్వాహకులు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారనే విమర్శలు ఉన్నాయి. జిల్లాలోని చాలా పెట్రోల్ బంకుల్లో సేవలు కానరావడం లేదు. కొన్నిచోట్ల టాయిలెట్లకు తాళాలు వేసి ఉంటున్నాయి. మరికొన్ని చోట్ల గాలి యంత్రాలు పనిచేయడం లేదు. ఇవి కచ్చితంగా ఉండాల్సిందే జకందుకూరులో పెట్రోల్ బంకుల్లో సౌకర్యాలు కరువుజ... కందుకూరు పట్టణంలో సుమారు పది పెట్రోల్ బంకులు ఉన్నాయి. ఈ పెట్రోల్ బంకుల్లో ఎక్కువ శాతం గాలి మిషన్లు అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి. ఉచితంగా వాహనాలకు గాలి కొట్టాలి. అయితే ఈ బంకుల్లో మాత్రం చూడ్డానికి మాత్రమే మిషన్ ఉంటుంది కానీ పనిచేయవు. ప్రతి గాలి మిషన్ వద్ద ప్రత్యేకంగా మనిషిని పెట్టాలి. అలాంటివి ఇక్కడ మచ్చుకైనా కనపడవు. ప్రథమ చికిత్స కిట్టు కూడా ఎక్కడ ఉందో ఎవరికి తెలియదు. ఇక మరుగుదొడ్ల గురించి చెప్పనక్కర్లేదు. ఇన్ని వసతుల లేమి మధ్య అధికారులు తనిఖీలు చేస్తున్నారో లేదో దేవుడికే తెలియాలి. ఒకవేళ తనిఖీ చేసిన మామూలు మత్తులో అధికారులు చూసి చూడనట్లు వెళ్తున్నారని విమర్శలు ఉన్నాయి.

**స్వచ్ఛమైన తాగునీరు... :** జిల్లాలో వివిధ కంపెనీలకు చెందిన పెట్రోల్ బంకులు వందల సంఖ్యలో ఉన్నాయి. వీటి వద్ద స్వచ్ఛమైన తాగునీటి వసతి కల్పించాలి. అక్కడ ఆర్వో యంత్రం, వాటర్ కనెక్షన్ ఏర్పాటు చేయాలి. ఏ బంకులోనైనా తాగునీటి వసతి లేకపోతే చమురు మార్కెటింగ్ సంస్థకు ఫిర్యాదు చేయవచ్చు.

**మరుగుదొడ్లు...:** స్వచ్ఛభారత్లో భాగంగా అన్ని బంకుల్లో వాహనచోదకులు, ప్రజలకు మూత్రశాలలు, మరు గుదొడ్లను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. వీటిని పలుచోట్ల ఏర్పాటు చేసినా వినియోగదారులను అనుమతించడం లేదనే విమర్శలు కూడా ఉన్నాయి. మరిన్ని చోట్ల అసలు మరుగుదొడ్డే కనిపించని పరిస్థితి. బంకుల్లో ఇలాంటి సౌకర్యాలు లేకపోతే పెట్రోలియం సంస్థలకు ఫిర్యాదు చేయవచ్చు. లీటర్ పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేసినందుకు మనం చెల్లించిన సొమ్ములో నాలుగు నుంచి ఎనిమిది పైసలు వరకూ మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్వహణకు ఇస్తున్నాం.

**ఫోన్ సదుపాయం...:** అత్యవసర పరిస్థితుల్లో ఫోన్ వినియోగించుకునే సదుపాయం బంకుల్లో ఉండాల్సిందే. మీరు వెళ్లే మార్గంలో ఏదైనా సమస్యల్లో చిక్కుకుంటే, మీవద్ద మొబైల్ ఫోన్ అందుబాటులో లేకపోతే పెట్రోల్ బంకు అందుబాటులో

తరువాయి 4లో..

## మూడవ పేజీ తరువాయి

# రోడ్డెక్కిన చెత్త సేకరణ వాహనాలు





రెండవ తేదీ నుంచి విధులను బహిష్కరించి సమ్మెబాట పట్టారు .ఆమేరకు గ్రామ సచివాలయాల ప్రధాన గేటు వద్ద పారిశుధ్య కార్మికులు బైఠాయించి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. వేతన బకాయిలు చెల్లించేందుకు కృషి చేస్తామని పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు పారిశుధ్య కార్మికులకు నచ్చ చెప్పినప్పటికీ వారు తమకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించేంతవరకు తాము విధులలో చేరబోమని కరాకండిగా చెప్పి సమ్మెను కొనసాగిస్తూ వచ్చారు. పారిశుద్ధ్య కార్మికులకు సిపిఎం సిఐటియూ నేతలు సంఘీభావం ప్రకటించడంతో, నిరసన కార్యక్రమాలు ఉధృతంగా సాగాయి. దీనితో కొమరోలు పట్టణంలోని అన్ని వీధులలో పారిశుధ్య లోపం ఏర్పడింది .పారిశుద్ధ్య కార్మికులు చెత్తను సేకరించే పనులను బహిష్కరించడంతో ప్రజలు చెత్తను రోడ్లపై వేయడాన్ని ప్రారంభించారు. దీనితో అటు ప్రజలు అధికారులు ఆందోళన చెందారు .అయితే 9 మంది స్వచ్ఛభారత్ కార్మికులకు అందవలసిన బకాయిలలో సగం మొత్తాన్ని శనివారం వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడంతో స్వచ్ఛభారత్ కార్మికులు ఆదివారం నుంచి సమ్మెను విరమించారు. టెండర్లపై పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల కూడా అందవలసిన వేతన బకాయిలను త్వరలో అందించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇవ్వడంతో వారు కూడా ఆదివారం నుంచి విధులలో చేరారు .దీనితో చెత్త సేకరణ వాహనాలు రోడ్డు ఎక్కాయి .కార్మికులు కూడా వీధులలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించే పనులలో మునిగిపోయారు. పారిశుధ్య కార్మికులు విధులలో చేరి చెత్తను సేకరించి పనులు ప్రారంభించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా టెండర్లపై పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు కూడా వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని, జాప్యం జరిగితే తాము కూడా విధులను బహిష్కరించి మళ్లీ సమ్మె బాట పడతామని స్వచ్ఛభారత్ కార్మికులు చెబుతున్నారు.

# పెట్రోల్ బంకుల్లో.. ఇవి ఉచితం!







ఉంచాలి. అందులో వినియోగదారుల తమ ఫిర్యాదులను నమోదు చేయవచ్చు. ప్రథమ చికిత్స కిట్ ప్రతి బంక్ వద్ద ఉండాలి. ప్రజలకు అవసరమైనప్పుడు వాటిని ఉపయో గించుకునే వీలుంటుంది. ఆ ప్రథమ చికిత్స పెట్టెలో మందులు తప్పకుండా ఉండాలి.

**ఉచితంగా గాలి...:** ఉచితంగా వాహనాల టైర్లలో గాలి నింపడానికి, గాలి శాతం తనిఖీ చేసుకోవడానికి అనువుగా బంకుల్లో కచ్చితంగా యంత్రాన్ని అందుబాటులో ఉంచాలి. గాలి నింపేందుకు ఒక వ్యక్తిని నియమించాలి. బంకుల్లో పెట్రోలు, డీజిల్ కొనుగోలు చేయ కున్నా, వాహనదారుల కోరితే టైర్లలో గాలి తనిఖీ చేయాలి. ఇటీవల వాహనాల టైర్లలో సాధారణ గాలికి, ప్రత్యామ్నాయంగా నైట్రోజన్ నింపుతున్నారు. ట్యూబ్స్ టైర్లు వస్తున్నాయి. వాటిల్లో నైట్రోజన్ నింపాలి.

**నిబంధనలు పాటించాలి...:** భయపడాల్సిన పనిలేదు. ఏదైనా పెట్రోల్ బంకును సందర్శించడం ద్వారా మీరు ఏ నంబర్కైనా కాల్ చేసుకోవచ్చు. నాణ్యతా ప్రమాణాలు.. పెట్రోల్, డీజిల్ నాణ్యతా ప్రమాణాలను తెలుసు కునే హక్కు వినియోగదారులందరికీ ఉంది. దీనికి సంబంధించిన సదుపాయాన్ని బంక్ యాజమా న్యాలు కల్పించాలి. పెట్రోల్, డీజిల్ తక్కువగా వచ్చిందని అనుమానం వస్తే వినియోగదారులు అక్కడికక్కడే పరీక్షించుకోవచ్చు. అందుకోసం క్వాలిటీ చెక్ టిష్యూ పేపర్ను అందుబాటులో ఉంచాలి. నోటీసు బోర్డులో సంబంధిత ఆయిల్ కంపెనీ సేల్స్ ఆఫీసర్ నంబర్ని ప్రదర్శించాలి..

**ప్రథమ చికిత్స కిట్...:** ప్రతి బంకులో ఫిర్యాదు బాక్స్, రిజిస్టర్ అందుబాటులో ఉండాలి. నిబంధనలకు అనుగుణంగా పెట్రోల్ బంక్లను నిర్వహించాలి. కచ్చితంగా మరుగుదొడ్లు ఉండాలి. తాగునీటి సదుపాయం కల్పించాలి. వాహనాలకు ఉచితంగా గాలి నిం పాలి. పౌరసరఫరాలు, రెవెన్యూ, పోలీసు అధికారులు నిత్యం బంకుల్లో తనిఖీలు నిర్వహించిన దాఖలాలు లేవు.

## సామాజిక పెంషన్ల పై ప్రభుత్వ విచారణ

# అనర్హుల ఏరివేత సబబే..

ఎదుర్కోవలసి వస్తోంది గిద్దలూరు నియోజకవర్గంలో పలుగ్రామాల్లో నకిలీ వికలాంగులు నకిలీ సర్టిఫికేట్ ద్వారా పెంషన్ల లబ్ధి పొందుతున్నారు దేనికి గత ప్రభుత్వం లో బ్రోకర్లు తయారై ఒంగోలులో ఒక ప్రభుత్వ డాక్టర్ ద్వారా ఈ తతంగం నడిపారు ఇందుకు గాను లబ్ధి పొందాలనుకునే వ్యక్తి నుంచి 30 నుంచి 50 వేల రూపాయలవరకు వసూలు చేసి ఒంగోలులో సర్టిఫికెట్ ఇచ్చే డాక్టరుకు అంతో ఇంతో చేతులో పెట్టి వికలాంగుల సర్టిఫికేట్ లో పర్సెంటేజ్ ఎక్కువ అంటే 50 శాతం పైగా ఉన్నట్లు వేయించుకుని లబ్ది పొందుతున్నారు అర్ధవీడు మండలంలోను రాచర్ల మండలంలో ఒక గ్రామంలో ఈసంఖ్య ఎక్కువగా వున్నట్లు తెలుస్తుందు అంగవైకల్యం లేకపోయినా !చెవులు బాగవినబడుతున్నా వైకల్యం ఎక్కువ శాతం ఉన్నట్లు వేయించుకుని లబ్ది పొందుతున్నారు రాచర్ల మండలంలోని ఆగ్రామంలో తిరిగి వినికిడి పరీక్షలు చేస్తే అసలు విషయం బట్టబయలు ఔతుందని అంటున్నారు అట్లే అంగవైకల్యం పై కూడా ఇదేతంతు జరిగిందని తెలుస్తుంది దీనిపై సమగ్రమైన విచారణ జరిపించాలని ప్రజాలుకోరుతున్నారు దొంగ సర్టిఫికేట్ తో లబ్ది పొందుతున్న లబ్ధిదారులను 'దొంగసర్టిఫికెట్ ఇప్పించిన బ్రోకర్ను ఇచ్చిన డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు దీనిపై ఎమ్మెల్యే కూడా దృష్టి సారించాలని నకిలీ స్థానంలో ఆసలైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## గిద్దలూరు లో భారీ వర్షం

# పులకించిన పుడమి తల్లి



**గిద్దలూరు పెన్ పవర్ జులై 7**

గిద్దలూరు లో ఆదివారం నాటి సాయంత్రం ఒక మోస్తరు వర్షం కురిసింది దీంతో పుడమి తల్లి పలకరించింది ఇటీవల వర్షంకోసం రైతులు 'ప్రజలు ఆకాశం వైపు చూస్తూ ఎదురుచూస్తున్నారు నిత్యం ఒకవైపు ఎండా మరోవైపు ఆకాశం మబ్బులు చేయటం మురిపిస్తూ ఉసూరుమనిపిస్తున్నాయి కానీ ఆదివారం ఒక్కసారిగా ఆకాశం మబ్బులు చేసి ఉన్నపళంగా వర్షం కురిసింది ప్రస్తుతం పొలాల్లో ఉన్న పలుపంటలకు ఈవర్షం జీవం పోసింది పంట పొలాల్లో కొర్ర కంది మొక్కజొన్న ప్రత్తి లాంటి పంటలున్నాయి ఆపంటలన్నింటికి ఈ వర్షం ఊపిరి పోసింది రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఇది ఇలాఉండగా ఈ వర్షం వల్ల భూగర్భజలాలు పెరిగి నీటి సమస్య తీరుతుందని ఆశిస్తున్నారు.

## గిద్దలూరు నూతన ఎమ్మెల్యేకు సమస్యల తోరణంతో

# స్వాగతం పలుకనున్న ప్రజలు






**కొమరోలు పెన్ పవర్ జూలై 7**

ఈనెల 8వ తేదీన పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు కొమరోలుకు వస్తున్న గిద్దలూరు నూతన శాసనసభ్యులు ముత్తుముల అశోక రెడ్డికి సమస్యల తోరణాలతో స్వాగతం పలికేందుకు మండలంలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు సిద్ధమవుతున్నారు .గత మే నెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో గిద్దలూరు నియోజకవర్గం నుంచి విజయం సాధించిన ముత్తుముల అశోక్ రెడ్డి శాసనసభ్యుల హోదాలో సోమవారం కొమరోలు లో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రానున్నారు. దీనితో మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు నూతన శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డికి సమస్యల తోరణాలతో స్వాగతం పలికేందుకు ఏర్పాటు చేసుకుంటున్నారు .కొమరోలు మండలం ప్రకాశం జిల్లా – వైయస్సార్ కడప జిల్లా లకు సరిహద్దుగా ఉన్నది. దీనితో జిల్లా స్థాయి అధికారులు లేదా ఇన్చార్జి మంత్రులు పార్లమెంటు సభ్యులు కొమరోలు మండల పర్యటనకు వచ్చిన దా ఖలాలు దాదాపుగా లేవని చెప్పవచ్చు. ఏదో సొంత కార్యక్రమాలపై జిల్లాస్థాయి ప్రజాప్రతినిధులు వచ్చి వెళ్ళటం జరిగింది తప్ప, అధికారికంగా ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు వచ్చిన సందర్భాలు లేవని చెప్పవచ్చు. దీనితో కొమరోలు మండలంలో సమస్యలు కోకోలలుగా తిష్ట వేసి ఉన్నాయి. జగత తెలుగుదేశం ప్రభుత్వ కాలంలో అప్పటి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మంజూరు చేయించి శంకుస్థాపనలు చేసిన షాది ఖానా భవనం ,మినీ స్టేడియంభవనం ,బీసీ భవనాల నిర్మాణాలు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత సదరు భవనాల నిర్మాణాలకు నిధులు నిలిపివేశారని కాంట్రాక్టర్లు చెబుతున్నారు. ప్రజల సౌకర్యార్థం నిర్మిస్తున్న ప్రధాన భవనాల నిర్మాణాలు నిలిచిపోవడంతో ప్రజలు క్రీడాకారులు ఇబ్బందులు పడుతున్నారు. కొమరోలులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవలసి వస్తున్నది .దీనితో బాలికలు తమ చదువులను ఇంటర్మీడియట్ తోనే ముగించవలసి వస్తున్నది .కొమరోలు లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని గత మూడు దశాబ్దాలుగా చెబుతున్నప్పటికీ అవి కార్యరూపం దాల్చడం లేదు. కొమరోలు లో గల మండల ప్రాథమిక వైద్యశాలను 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి గా లేక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా అభివృద్ధి చేయాలని గత దశాబ్ద కాలంగా ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ పీహెచ్సీ అభివృద్ధి ఎక్కడ చేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉన్నది. అంతేకాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లేడీ డాక్టర్ లేకపోవడంతో మహిళా రోగులు తీవ్ర ఇబ్బందుల కు గురవుతున్నారు. 2014 –2019 మధ్యకాలంలో అప్పటి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి గ్రామ గ్రామాన వీధి వీధినా సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేయించారు .అయితే రోడ్లకు ఇరువైపులా డ్రైనేజీ లేకపోవడంతో మురుగునీరు రోడ్లపై చేరుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నది. ప్రభుత్వ పశు వైద్యశాలలో గత ఏడాదిగా డాక్టర్ పోస్టు తో పాటు కాంపౌండర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి దీనితో పశుపోషకులు తీవ్ర ఇబ్బందులు అసౌకర్యానికి గురవుతున్నారు. కడప –అమరావతి హైవే రోడ్డు విస్తరణలో భాగంగా కడప జిల్లా పోరుమామిళ్ల నుంచి ప్రకాశం జిల్లా తాటిచెర్ల మోటు వరకు నాలుగు రోడ్ల హైవేగా అభివృద్ధి చేస్తామని గత ప్రభుత్వంలో ప్రకటనలు వెలువడినప్పటికీ అది కార్యరూపం దాల్చలేదు. కొమరోలు పట్టణంలో ప్రధానంగా ఆర్టిసి షెల్టర్ పరిసర ప్రాంతాలలో పబ్లిక్ మరుగుదొడ్లు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా మహిళా ప్రయాణికుల అవస్థలు వర్ణనాతీతం. రైతులు పండించిన ధాన్యాన్ని నిలువ ఉంచుకొనుటకు కొమరోలు మండలంలో శీతల గిడ్డంగులు లేకపోవడంతో రైతులు అవస్థలు పడుతున్నారు. ఆరుగాలం కష్టించి పండించిన పంటను విక్రయించేందుకు గిట్టుబాటు ధరలు లేక, కొంతకాలం నిల్వ ఉంచుకునేందుకు శీతల గిడ్డంగులు లేకపోవడంతో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. కొమరోలు మండలంలోని దాదాపు అన్ని చెరువులు దశాబ్దాల కాలంగా అభివృద్ధికి నోచుకోలేదు .చెరువుల నిండా ముల్లపొదలు, గుర్రపు డెక్క విపరీతంగా పెరిగి ఉన్నాయి. చెరువుల కట్టలు కూడా అభివృద్ధికి నోచుకోక ప్రమాదకర పరిస్థితిలో ఉన్నాయి. ఇక పంటకాలువల పరిస్థితి మరింత అధ్వానంగా ఉన్నది. కొమరోలు పట్టణంలో కూరగాయలు ,మాంసం, చేపల విక్రయాలకు ప్రత్యేక మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో విక్రయదారులు ప్రధాన ఆర్ అండ్ బి రోడ్ల అంచుల్లో దుకాణాలు ఏర్పాటు చేసుకొని విక్రయించవలసి వస్తున్నది .దీనితో అటు విక్రయ దారులకు ,ఇటు కొనుగోలుదారులకు అసౌకర్యంగా మారింది. కొమరోలు మండలంలోని కొమరోలు పట్టణంతోపాటు పలు గ్రామాలలో తాగునీటి సౌకర్యాలు అరకొరగా ఉన్నాయి. వాటితో పాటు గత రెండు దశాబ్దాల కాలం క్రితం నిర్మించిన పలు గ్రామాలలోని ఓవర్ హెడ్ ట్యాంకులు నిరుపయోగంగా మారి ఉన్నాయి. దీనితో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. కొమరోలు పట్టణంలో జనాభా ఏడాది ఏడాదికి పెరుగుతున్నప్పటికీ రేషన్ షాపుల సంఖ్య పెంచలేదు. దీనితో వినియోగదారులు గంటల తరబడి రేషన్ షాపులు వద్ద క్యూలలో నిలబడి రేషన్ పొందవలసి వస్తున్నది. కొమరోలు పట్టణంలో అదనపు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయకపోవడంతో వినియోగదారులుగా లో వోల్టేజ్ సమస్యతో సతమతమవుతున్నారు. కొమరోలు –గిద్దలూరు మధ్య ఆర్టీసి బస్సుల సంఖ్య గణనీయంగా తగ్గించడంతో, ప్రయాణికులు ఆటోలు ,తదితర ప్రైవేటు వాహనాలలో ఇబ్బందికరంగా ప్రయాణాలు చేయవలసి వస్తున్నది. కొమరోలులో ఆర్టీసీ బస్టాండ్ డిపో ఏర్పాటు చేస్తామని గత నాలుగు దశాబ్దాలుగా వస్తున్న ప్రకటనలు ఎండమావిగా మారాయి. సొంత ఇంటి కల నెరవేరక చాలామంది నిరుపేదల పేదలు చాలీచాలని పూరి గుడిసెలలో నివాసం ఉండవలసి వస్తున్నది. గ్రామ గ్రామాలకు మధ్య గల లింకు రోడ్లు అస్తవ్యస్తంగా ఉండటంతో రాకపోకలు సాగించేందుకు ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కావున కొమరోలు మండలం గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక రెడ్డికి సొంత మండలం అయినందువల్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కొమరోలు మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి ప్రజలకు సౌకర్యం కల్పిస్తారని ప్రజలు భావిస్తూ ఆశిస్తున్నారు.

## గ్రామ పంచాయతీ కార్యాలయంలో

# ఏమి జరుగుతుంది... ?







సంబంధించి జూనియర్ అసిస్టెంట్ గదిలో కొన్ని ఆధారాలు ఉన్నాయని వాటి కొరకు తాళం తెరవవలసి వచ్చింది. గ్రామ పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ గత నాలుగు నెలలుగా విధులకు హాజరు కాకుండా ఉన్నట్లు దాని కారణంగా రికార్డు అవసరం దృష్ట్యా పంచనామా నిర్వహించి తాళం తెరిచేందుకు పంచాయితీ కార్యదర్శి పోలీస్, మండల అధికారులకు విన్నపం చేశాడు. ఈ సమాచారం తెలుసుకున్న గ్రామ పంచాయితీ సర్పంచ్ హుటాహుటిన పంచాయితీ కార్యాలయానికి చేరుకుని గ్రామ పంచాయితీ కార్యదర్శి కి కూడా సమాచారం ఇవ్వకుండా జూనియర్ అసిస్టెంట్ గది తాళం తెరిచేందుకు కార్యదర్శి పై జరిగే విచారణకు సంబంధ లేదని కేవలం ఒక పథకం ప్రకారం గతం లో బిల్లులు మంజూరు కాకుండా ఉన్న కొన్ని ముఖ్యమైన ఎం బుక్స్, ఇతర ముఖ్య మైన రికార్డు తస్కరించేందుకు జరుగుచున్న కుట్ర కి తెరలేపడం లో భాగంగా చేసే ప్రయత్నానికి అడ్డుకట్ట వేస్తూ జూనియర్ అసిస్టెంట్ గది కి వేసిన తాళం పై సర్పంచ్ మరో తాళం వేయడం తో అసలు ఇక్కడ ఏమీ జరుగుతుంది అనే చర్చ జరుగుతుంది. ఇదిలా వుండగా గత కొంత కాలంగా కార్యాలయ విధులకు హాజరు కాకుండా ఉన్న జూనియర్ అసిస్టెంట్ ఇటీవల ఎవరు లేని సమయం లో కార్యాలయానికి వచ్చి గతానికి చెందిన కొన్ని రికార్డులు, ఎం బుక్ లను తీసుకు వెళ్లి తన పురమాయించిన వారికి ఇచ్చినట్లు సమాచారం ఉందని సర్పంచ్ ఆగ్రహంగా ఉన్నారు. గ్రామ పంచాయతీ లో చోటు చేసుకున్న అవినీతి, అవినీతి కి పాల్పడ్డ వారి నిగ్గు తేల్చడానికి గత విచారణ, అనంతరం చోటు చేసుకున్న సంఘటనలు, అవినీతి పై అవినీతి నిరోధక శాఖ అధికారుల తో పాటు, ఉన్నత అధికారుల తో సమగ్ర విచారణ జరిపి అవినీతి పరులు ఆట కట్టించాలని, నిజానిజాలు ప్రజలకు తెలియ జెయ్యాలని ఉన్నత అధికారులను సర్పంచ్ లిఖిత పూర్వకం ఫిర్యాదు లో కోరినట్లు తెలుస్తుంది. గ్రామ పంచాయతీ కార్యాలయం లో వెలుగు చూసిన అక్రమాలు, సంఘటన ల పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సింగరాయకొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అయితే శాఖా పరమైన విచారణ నివేదిక తో పాటు అధికారుల నుండి వచ్చే ఆదేశాల మేరకు పోలీస్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని అప్పటి వరకు సర్పంచ్ ఇచ్చిన ఫిర్యాదు పై చర్యలు ఉంటాయని పోలీస్ లు తెలుపుచున్నారు. ఈ సంఘటన పై సింగరాయకొండ పోలీస్ స్టేషన్ లో జనరల్ డైరీ లో సర్పంచ్ ఇచ్చిన ఫిర్యాదు ను నమోదు చేయడం మాత్రమే జరిగిందని పోలీస్ అధికారులు

## మద్రిపూడి మండలంలో ఘనంగా ఎం ఆర్ పి ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**పొదిలి, పెన్ పవర్ జూలై 7**

మద్రిపూడి మండలంలో ఆదివారం నాడు ఎం ఆర్ పి ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పుట్టినరోజు కూడా కావడంతో ఈ వేడుకలను దళిత సంఘాల నాయకులు ఎంతో అట్టహాసంగా నిర్వహించారు మండలంలోని వేమవరం గ్రామంలో హరిజనవాడలో ఎం.ఆర్.పి.ఎస్ జండా ఆవిష్కరణ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, జిల్లా మాదిగ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు గురిజాల బాబురావు తో పాటు యు ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ సిఎమ్ వైయెస్ రాజశేఖర్ రెడ్డి సమాధికి ప్రజా ధనం ఖర్చు చేయడం సిగ్గుచేటు

**-వేల్పూరి శ్రీనివాసరావు**



**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 7**

కడపజిల్లా ఇడుపులపాయలో 23 వైఎస్ఆర్ విగ్రహాల పేరుతో రూ 20 కోట్లు అధికార దుర్వినియోగం చేసిన జగన్ రెడ్డి ని వెంటేనే అరెస్ట్ చేయాలని సీఎం చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లను దక్షిణ భారత కాపు సంఘం ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఆదివారం భట్టిప్రోలు విలేకరులతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రులైన దామోదరం సంజీవయ్య,పీ వీ నరసింహారావు, కోట్లవిజయ భాస్కర రెడ్డి లవిగ్రహాల కు ఒక్క రూపాయి కూడా జగన్ కేటాయిచలేదని శ్రీనివాసరావు తెలిపారు.అవినీతి, అక్రమాలు,రిగ్గింగ్ స్టార్ గా పేరుపొందిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి సమాధికి రూ 50 కోట్లు ఇచ్చి,ఏపీలోని 5 కోట్ల మందిని జగన్ అవమానించారని శ్రీనివాసరావు పేర్కొన్నారు.దేశంలోనే అత్యంత ధనవంతులలో ఒకడిగా నున్న జగన్ రూ 50 కోట్ల తో తండ్రి సమాధి కి దుబారా గా చేసిన ఖర్చును, ప్రభుత్వానికి జమ చేయాల ని వేల్పూరి డిమాండ్ చేసారు.

## గూగుల్ కిడ్స్ ఇంటర్నేషనల్ పాఠశాలను ప్రారంభించిన శాసనసభ్యులు కావ్య

**కావలి పెన్ పవర్ జూలై 7**

కావలి పట్టణంలో స్థానిక వెంగళరావు నగర్ లోని గూగుల్ కిడ్స్ ఇంటర్నేషనల్ పాఠశాలను కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ప్రారంభించారు ఆయనకు స్కూల్ యాజమాన్యం ఘన స్వాగతం పలికారు. అనంతరం కట్ చేసి ప్రారంభించిన అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ, విద్యను వ్యాపారంలా చూడకుండా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే విధంగా ఉండాలని వారు కోరారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులు అనే విధంగా ఉండాలని ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి అని తెలిపారు. గురువుల బాధ్యత విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు కిషోర్ బాబు ,రాజకుమార్ చౌదరి జ్యోతి బాబురావు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, పొట్లూర శ్రీనివాస్, కండ్లగుంట మధుబాబు, నాయుడు వెంకటేశ్వర్ నాయుడు, మల్లికార్జున, జనసేన నాయకులు సిద్దు, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.






### అంకితభావంతో పనిచేస్తే దానంతట అదే గుర్తింపు

# పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు పెన్ పవర్ జులై 7**

ఏ ఉద్యోగి అయినా అంకితభావంతో పనిచేస్తే ఆ ఉద్యోగి పదవి విరమణ అనంతరం ప్రజా హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని సన్మానాలు వాటంతట ఆవే జరుగుతాయని గిద్దలూరు శాసన సభ్యులు ముత్తు ముల ఆశోక్ రెడ్డి పేర్కొన్నారు గతనెల 30 న ఉపాధ్యాయులుగా పదవి విరమణ చేసిన యాల్లా శ్రీనివాసులు పదవీవిరమణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు ఆదివారం నాడు విట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపంలో యల్లా శ్రీనివాసులు పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ యాల్లా శ్రీనివాసులు తన పదవీకాలం అంకిత భావంతో పనిచేశారని పేర్కొన్నారు వారికుటుంభం వారందరు ఉపాధ్యాయ వృత్తిలో నే వున్నా రన్నారు ఉపద్యాయ వృతి ఎంతో పవిత్రమైనది ని ఆవృతికే శ్రీనివాసులు వన్నెతెచ్చారని అట్లాగే ఉద్యోగ సంఘం లో కీలక పదవుల్లో పనిచేసి ఎంతోమంది ఉపాధ్యాయులకు సేవాలందించారని పేర్కొన్నారు పదవుల కాలంలో ప్రతిఉద్యోగి



అంకితభావంతో పనిచేస్తే సన్మానాలు అవార్డులు ఎన్నో దక్కుతాయన్నారు శ్రీనివాసులు ఉపాధ్యాయులు గా విద్యార్థుల ను విధమైన రంగాల్లో తీర్చిదిద్దారని ఆయన నేటి తరానికి ఆదర్శనీయుడని పేర్కొని శ్రీనివాసులు కు అనంతరం శ్రీనివాసులు ను ఘనంగా దుశ్శాలువలతో పూల మాలలతో జ్ఞాపికలను బహుకరించి సత్కరించారు ఈసందర్భంగా శ్రీనివాసులు



దంపతులకు శ్రష్టిపూర్తి నిర్వహించి దంపతులకు దండలు మార్పించారు. శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు కుటుంభ సభ్యులు ఉపాధ్యాయులు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**పుల్లల చెరువు పెన్ పవర్ జూలై 7**

బడుగు బలహీనవర్గాలకు అనుగుణంగా నిరుపేద ప్రజలకు బాసటగా నిలిచిన ఎమ్మార్పీఎస్ నేటికీ 30 సంవత్సరాలు పూర్తి,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా పుల్లలచెరువు మండలం కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రకాశం జిల్లా ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి గర్నపూడి వినయ్ మాదిగ హాజరై కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన కమిటీని ఏర్పాటు చేశారు. పుల్లలచెరువు మండలం అధ్యక్షుడిగా ఆరేవుల ఇస్సాకును, మండల ప్రధాన కార్యదర్శిగా దోరడ్ల బాబును నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వినయ్ మాట్లాడుతూ ముందుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మాదిగ జాతికి ఒక ఆత్మ సౌర్యాన్ని ఆత్మ గౌరవాన్ని తెచ్చిన వారు ఎవరైనా ఉన్నారు అంటే మందకృష్ణ మాదిగె. ఎమ్మార్పీఎస్ అనే వ్యవస్థను స్థాపించి ఒక్క మాదిగ జాతి కోసమే కాకుండా యావత్తు సమాజం కోసం పనిచేస్తున్న జాతీయ ఏదైనా ఉంటే అది ఒక ఎమ్మార్పీఎస్ యే అని ఆయన అన్నారు. అనంతరం నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. పుల్లలచెరువు మండలంలో నిరుపేద ప్రజలు ఎవరైనా ఆపదని ఎమ్మార్పీఎస్ ని ఆశ్రయిస్తే వారికి న్యాయం జరిగేంతవరకు వారి వెంట ఉండి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బడిపాటి ఓబులు,బడిపాటి ఆంజనేయులు, ఆరేవుల శెట్టి గురవయ్య,రావూరి యాద్రయ్య, బడిపాటి లక్ష్మణ్, బడిపాటి ఆనందరావు, లింగంగుంట్ల గురవయ్య,వలంగా, ఆరేవుల యర్రగురవయ్య, లింగంగుంట్ల యరయ్య, బడిపాటి దేవదాసు పాల్గొన్నారు.

## కృష్ణమూర్తి సేవలు అభినందనీయం



**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జులై 7**

కర్లపాలెం మండలం గణపవరం గ్రామ మాజీ సర్పంచ్ ,కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు తిమ్మరాజు కృష్ణమూర్తి సేవలు అభినందనీయమని పేరలి నరసయ్య చారిటబుల్ ట్రస్ట్ అధినేత, నిజామాబాద్ నేత్ర వైద్య నిపుణులు పేరలి బాలకృష్ణమూర్తి అన్నారు.కర్లపాలెం శ్రీ రామకృష్ణ సేవా సమితిలో ఆదివారం తిమ్మరాజు కృష్ణమూర్తి సంస్కరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా బాల కృష్ణమూర్తి మాట్లాడుతూ కృష్ణమూర్తి గణపవరం గ్రామానికి చిన్న వయ స్సులోనే గ్రామ సర్పంచ్ అవ్వడంతో పాటు గ్రామానికి ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా ఉంటూ ప్రజలకు ఎన్నో సేవలు అందించారని కొనియాడారు. ముందుగా కృష్ణమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు తిమ్మరాజు వెంకటసుబ్బారావు ,కాటూరి వెంకటేశ్వరరావు ,ఏ. వెంకటేశ్వర్లు ,పెనుమెత్స బాపిరాజు, మోహిద్దీన్ బేగ్ ,జి.వెంకటేశ్వర్లు ,తునుగుంట్ల లలిత బాబు ,టి.వెంకట సుబ్బారావు, నందిపాటి నాగమల్లేశ్వరావు, తడికమళ్ళ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ సార్ కళాశాల యాజమాన్యాన్ని అభినందించిన శాసనసభ్యులు కావ్య



**కావలి పెన్ పవర్ జూలై 7**

ఇటీవల ఇంటర్మీడియట్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొదటి స్థానం కైవసం చేసుకున్న కావలి శ్రీనివాస జూనియర్ బృందాన్ని కావలి ముసునూరు లో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శ్రీనివాస జూనియర్ కళాశాల యాజమాన్యం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని కలిసి ఇంటర్మీడియట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొదటి స్థానం వచ్చిన విషయం తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను బోధించేందుకు అర్హులైన ఉపాధ్యాయులను నియమించి మంచి భవిష్యత్తుని ఇవ్వాలని, అలాగే చెడు వ్యసనాలకు కు బానిస కాకుండా విద్యార్థులు అధ్యాపకుల పర్యవేక్షణలో ఉంచాలని కోరారు.

## "రాష్ట్ర అభివృద్ధికి, విభజన సమస్యల పరిష్కారానికి చంద్రబాబు కృషి ప్రశంసనీయం."

**-తూనుగుంట్ల సాయిబాబా**

**భట్టిప్రోలు పెన్ పవర్ జూలై 7**

జగన్మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాల దుష్ట పరిపాలనలో రాష్ట్రములో అభివృద్ధి అనేది 30 సంవత్సరాలు వెనక్కివెళ్లిందని, అటువంటి రాష్ట్ర అభివృద్ధికి,రాష్ట్ర విభజన సమస్యల పరిష్కారానికి చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషి అభినందనీయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అన్నారు. ఆదివారం భట్టిప్రోలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్థానిక విలేకరుల సమావేశంలో సాయిబాబా మాట్లాడుతూ ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో ప్రధానమంత్రి,వివిధ కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర అభివృద్ధి కోసం చేసిన పలు ప్రతిపాదనలను కేంద్రం ఆమోదించటం చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో 30 సార్లు ఢిల్లీ పర్యటన చేసి సాధించలేని అనేక సమస్యలను చంద్రబాబు నాయుడు ఒక్క పర్యటనతోనే సాధించటం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మేధస్సుకు నిదర్శనమని సాయిబాబా అన్నారు. శనివారం సాయంత్రం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆరాష్ట్ర అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయించిన చంద్రబాబు నాయుడు రాష్ట్ర విభజన చట్టంలోని సమస్యల పరిష్కారానికి మరియు 9,10 షెడ్యూల్లోని సమస్యలను సామరస్య ధోరణిలో పరిష్కరింప చేయటానికి చంద్రబాబు నాయుడు చేసే కృషి అనితర సాధ్యమని సాయిబాబా అన్నారు. గత ఐదు సంవత్సరాలలో విభజన చట్టంలోని సమస్యల పరిష్కారానికి జగన్మోహన్ రెడ్డి ఏమాత్రం చొరవ చూపలేదని,ఫలితంగా ఆంధ్ర రాష్ట్రం ఎంతో నష్టపోయిందని ఆయన అన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసి 30 రోజులు కాకముందే అనేక సమస్యల పరిష్కారానికి ప్రయత్నాలు




ప్రారంభించడం,కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి రాష్ట్రానికి కావలసిన అభివృద్ధి కార్యక్రమాలను సాధించడంలో, విభజన చట్టంలోని సమస్యలను తెలంగాణ ప్రభుత్వంతో సానుకూల ధోరణిలో చర్చించి, పరిష్కరించడానికి చేసే ప్రయత్నం ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి శుభసూచకమని సాయిబాబా పేర్కొన్నారు.

### పేద పిల్లల్ని సంరక్షించడం అభినందనీయం

# సోమశిల ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ కండ్లగుంట




**కావలి పెన్ పవర్ జూలై 7**

కావలి పట్టణంలో తుఫాన్ నగర్ లో సంయుక్త సేవా సంస్థ ఆదివారం సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు నిత్యవసర వస్తువులు బియ్యం ప్రతినెల పోస్ట్ ఆఫీస్ నందు జమ చేస్తున్న పాస్ పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సోమశిల ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడు పాల్గొన్నారు. కండ్లగుంట, శనం హరి మాట్లాడుతూ, సంయుక్త సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దాతల సహకారంతో గత పది సంవత్సరాలుగా అనేక రకాలైన సేవలు అందించడం గొప్ప విషయం అని తెలిపారు. తాను కూడా సంయుక్త సేవా సంస్థ ద్వారా పేదలకు సేవలు అందించాలని తెలిపారు. సమీక్ష సేవ సంస్థ ద్వారా పేద పిల్లలకు పేద పిల్లల్ని సంరక్షించడం అభినందనీయమని తెలిపారు. సంయుక్త సంరక్షణలో ఉన్న పిల్లలు అధైర్య పడవద్దని అండగా ఉంటామని ఎంతో ఇష్టంగా చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని మంచి ఉన్నత స్థితిలో ఉండాలని తెలిపారు. ఈ సమస్యకు సహాయం అందిస్తున్న దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త సేవా సంస్థ సభ్యులు సంరక్షణలో ఉన్న పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## నేడే వైయస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి వేడుకలు



**పెన్ పవర్ పెద్ద దోర్నాల జులై 7**

మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి 75 వ జయంతి వేడుకలు సోమవారం నిర్వహి స్తున్నట్లు వైయస్సార్సీపి మండల కన్వీనర్ గంటా వెంకటరమణారెడ్డి ఒక మంగళవారం ప్రకట నలోతెలిపారు. ఈ సందర్భంగా యర్రగొండపాలెం శాసనసభ్యులు శ్రీ తాటి పర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి పార్టీ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఉదయం 10 గంటలకు పట్టణంలోని దివంత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంక్ష విగ్రహానికి పూలమాల వేసి అలాగే కేక్ కట్ చేయడం జరుగుతుంది స్థానిక వైద్యశాలలో రోగులకు పండ్లు బెడ్లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ జయంతి వేడుకల్లో ఎంపీపీ జడ్పిటిసి సర్పంచులు మాజీ ఎంపిటీసీలు మాజీ జడ్పీటీసీలు మాజీ ఎంపీపీ వార్డు నంబర్లు మాజీ వార్డు నెంబర్లు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుని అభినందించిన టీ.డీ.పీ. మన్నవ రవిచంద్ర.

**కావలి పెన్ పవర్ జూలై 7**

కావలి పట్టణంలో ఇటీవల ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన తట్టవర్తి రమేష్ ను నెల్లూరు జిల్లా పార్లమెంటు టిడిపి సీనియర్ నాయకులు మన్నవ రవిచంద్ర వారి గృహానికి అల్పాహారం విందుకు ఆహ్వానించారు. అనంతరం పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షుని సెలవుతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం ఆళ్లగడ్డ తెలుగుదేశం పార్టీ నాయకులు మునగాల కాంతారెడ్డి నెల్లూరు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి ప్రసాద్, 26వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు వల్లూరు మహేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# కొద్దిపాటి వర్షానికే జలమాయమైన రోడ్లు

## అస్తవ్యస్తంగా డ్రైనేజి వ్యవస్థ -ఆక్రమణల చెరలో డ్రైనేజి వ్యవస్థ








**గిద్దలూరు పెన్ పవర్ జులై 7**

గిద్దలూరులో ఆదివారంనాడు కురిసిన కొద్దిపాటి వర్షానికే రోడ్లన్నీ జలమాయమై బురద నీటితో నిండిపోయాయి నగరపంచాయతీ పరిధిలోని వీధుల్లో డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటమే కారణం డ్రైనేజి లపై ఆక్రమనలుండటం తో అందులోని పూడికను నగరపంచాయతీ సిబ్బంది తీయలేకపోతున్నారు పలితంగా కాలువల్లో పూడిక చేరి ఏపాటివర్షం వచ్చినా రోడ్ల పైకి నీరు మోకాటిలోతు చేరుతున్నాయి కాకుండా సైడ్ కాలువల్లో ఇండ్లలో వాడిన వ్యర్థాలు ప్లాస్టిక్ సీసాలు కొబ్బరిబోండాలు వేయటం మారో ఎత్తు దీంతో సైడ్ కాలువల్లో నీరు పారిపోయే వీలులేకుండా పోయింది పలితంగా నే రోడ్ల పై వర్షం బురదనీరు చేరుతుంది పట్టణం లోని అంకాలమ్మ వీధి కశెట్టి వారి వీధి పాండు రంగారెడ్డినగర్ కోటగడ్డ వీధి న్యూ బద్వేలు రోడ్డు జలమయమయ్యాయి పట్టణం లో డ్రైనేజి వ్యవస్థను సమూల మార్పు చేసి ఆక్రమణలకు గురికాకుండా చేయాల్సిన అవసరం ఎంతయినా ఉంది.

# వైభవంగా అంకాలమ్మ తల్లి తిరునాళ





**కొనకనమిట్ల పెన్ పవర్ జులై 7**

మండల కేంద్రమైన కొనకనమిట్ల గ్రామంలో శనివారం అంకాలమ్మ తిరునాళ అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్థులు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి పూజ కార్యక్రమాలు నిర్వహించి మొక్కుబడులు చెల్లించుకున్నారు.తిరునాళ సందర్భంగా తెలుగుదేశం పార్టీ తరపున విద్యుత్ ప్రభ ఏర్పాటు చేసి ప్రభ పైన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.అంకాలమ్మ తిరునాళ వేడుకల్లో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం టీడీపీ నాయకులు ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభ పైన కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ... మార్కాపురం ఎమ్మెల్యే గా 2024 ఎన్నికల్లో అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.నియోజకవర్గంలోని ప్రతి ఒక్క నాయకుడికి కార్యకర్తకి అందుబాటులో ఉంటానని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు,పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# టిడిపి మహిళ నాయకురాలిని పరామర్శించిన ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు పెన్ పవర్ జులై 7**

గిద్దలూరు టిడిపి నల్ల బండ బజార్ లో టిడిపి మహిళా నాయకురాలు బొంతా లక్ష్మీదేవిని గిద్దలూరు శాసనసభలు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదివారం నాడు పరామర్శించారు. బొంతా లక్ష్మీదేవి ఇంటిపై ఇటీవల కొందరు గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసిన విషయం తెలిసిందే ఈనేపథ్యంలో ఆశోక్ రెడ్డి ఆమె యింటికి వెళ్లి పరామర్శించి దేయిర్యం చెప్పారు తాము పార్టీ అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా నాయకురాలు షేక్ ఫాతిమా ,షేక్ బిబి ,గుంటూరు రవణమ్మ, నల్ల బండ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ రోటరీ క్లబ్ అధ్యక్షునిగా అవార్డు అందుకున్న వేటపాలెం రోటరీ క్లబ్ అధ్యక్షులు మోహన్ రావు

**వేటపాలెం, జూలై 07,పెన్ పవర్**

వేటపాలెం రోటరీ క్లబ్ వారు, 2023-24 సంవత్సరాని కి చేసిన సేవలను గుర్తించి, వే టపాలెం రోటరీ క్లబ్ అధ్యక్షుడు బట్ట మోహన్ రావుకు ఉత్తమ రోటరీ క్లబ్ అధ్యక్షుడిగా అవా ర్డు అందజేశారు. బాపట్ల రోటరీ భవన్లో జరిగిన ఆత్మీయుల కల యిక కార్యక్రమంలో, రోటరీ గవర్నర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి చేతుల మీదుగా, ఇటీవల మో హనరావు అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మోహనరావు మాట్లాడుతూ, రోటరీ సభ్యుల సమిష్టి సహకా రంతో డాక్టర్స్ డే, టీచర్స్ డే, వినాయక చవితికి మట్టి ప్రతి మల పంపిణీ, సామూహిక సీ మంతాలు, పౌష్టికాహార వారో త్సవాలు, వాటర్ క్యాన్ల పంపి ణీ, మహిళా దినోత్సవం, అంత ర్జాతీయ మహిళా దినోత్సవం, గుండె వైద్య పరీక్షలు, కంటి పరీ క్షలు- ఆపరేషన్లు, స్వాతంత్ర దినోత్సవ వేడుకలు, పోలియో చుక్కల కార్యక్రమం, ఒకేషనల్ అవార్డులు,అంతర్జాతీయ పా రా వాలీబాల్ క్రీడాకారుడు పిచ్చుక నాగరాజుకు రు.50వేల ఆర్థిక సహాయం, వేటపాలెం రై ల్వే స్టేషన్ ఆవరణలో అనాధల కు అన్నదానం, చదువుకునే విద్యార్థిని స్నేహప్రియకు ఆర్థిక సహాయం, ఎయిమ్ ఫర్ సేవ హాస్టల్ విద్యార్థులకు పెన్నులు, నోట్ పుస్తకాల పంపిణీ,తదితర సేవా కార్యక్రమాలు నిర్వహిం చామని వివరించారు. రోటరీ గవర్నర్ బూసి రెడ్డి శంకర్ రెడ్డి, అన్నపూర్ణ లు, అఫీషియల్ విజిట్ కి వచ్చిన సందర్భంగా, జీడిబట్టి ఫ్యాక్టరీల సందర్శన, సారస్వత నికేతన్ సందర్శన, విద్యార్థులకు పలకల పంపిణీ, గణితశాస్త్రవేత్త రామన్ జయం తి వేడుకలు, రోటరీ గవర్నర్ డాక్టర్




భూసిరెడ్డి శంకర్ రెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ సుధీర్ కు మార్ సారస్వత నికేతన్ గ్రంథా లయానికి ఇన్వర్టర్, బ్యాటరీని అందజేశారని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ము ఖ్యంగా జాండ్రపేట శివాలయం లో అనాధలకు, నిరుపేదలకు 100 రోజులు అన్నదాన కార్య క్రమం నిర్వహించామన్నారు. ఆయా కార్యక్రమాలన్నింటికీ, ప్రత్యక్షంగా, పరోక్షంగా సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి, ధన్యవాదాలు చెప్తూ, కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి ఏవి సురేష్ బాబు, సభ్యులు కొత్త శ్రీనివాసరావు(వాసు), ను న్నా నాగేంద్రరావు, అసిస్టెంట్ గవర్నర్ సుధీర్ కుమార్ తది తరులు పాల్గొన్నారు.

# ఘనంగా మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు..

## ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...



**గిద్దలూరు, పెన్ పవర్ జులై 7**

గిద్దలూరు పట్టణం లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు, అలాగే ఎమ్మార్పీఎస్ 30 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గిద్దలూరు మండల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షులు కొమ్ముసూరి వెంకటేష్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదులుగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గుర్రం బాబురావు మాదిగ జెండా ఆవిష్కరించారు అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్బంగా బాబురావు మాట్లాడుతూ... 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం చేస్తున్నటువంటి అభినవ అంబేద్కర్ మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో మాదిగలు నడవాలని ఏబిసిడి వర్గీకరణ సాధనకై ప్రతి వ్యక్తి మంద కృష్ణమాదిగ అన్నకి అండగా నిలబడాలి అని కోటి మంది మాదిగలకు ఆత్మ గౌరవాన్ని మోసుకొచ్చిన ఉద్యమం ఈ ఉద్యమం అని లక్షల మంది వికలాంగులను గుండెకు హత్తుకున్న ఉద్యమం..30 లక్షల వితంతువుల కన్నీటిని తుడిచిన ఉద్యమం... 60 లక్షల మంది ముసలోళ్ల బతుకులకు భరోసానిచ్చిన ఉద్యమం అని పేర్కొన్నారు , మరొక ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా మాదిగ ఉద్యోగ సమాఖ్య సలహాదారు కొండెపోగు దేవ ప్రభాకర్ మాట్లాడుతూ చిల్లులు పడ్డ పసిపిల్లల గుండెలకు జీవనం పోసి సంజీవంగా నిలిచిన ఉద్యమం అని, పేదవాడి జీవనానికి ఆరోగ్య శ్రీ పద్ధతిని కల్పించిన ఉద్యమం ఎమ్మార్పీఎస్ ఉద్యమమని కొనియాడారు. రాబోయే రోజుల్లో కృష్ణ అన్న ఏ పిలుపు ఇచ్చినా మాదిగలంతా సిద్ధంగా ఉండాలని అన్నారు.. డబ్బుకి పదవికి లొంగకుండా మందకృష్ణ మాదిగ మరో అబినవ అంబేద్కర్ అనటంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ కార్యదర్శి బొప్పూరి ప్రసాదు మాదిగ సినియర్ నాయకులు పందీటి రజనీ కుమార్ మాదిగ, గుర్రం దానియేలు మాదిగ, నాయకులు బొమ్ము బాలు మాదిగ, కాల్వ భాస్కర్ మాదిగ, కువ్వారపు రాజు మాదిగ, జంపారపు జకరయ్య, కొమ్మునూరి ఏలీయా, వినుకొండ చిన్న, కొమ్మునూరి. ఓబయ్య, గుర్రం ప్రసాద్, దాసరి రమేష్, దుగ్గెపోగు. ఇశ్రాయేలు, పెరికే జయన్న, బైనగారి సుందర్ రాజ్, మంద సుధాకర్, కొమ్మునూరి. శివ మాదిగ, దండు ఆనంద్, చల్లగాలి. రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు షిర్ధి సాయిబాబా 17వ వార్షికోత్సవ వేడుకలు

**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 7:**

వేమూరు మండలం పెనుమత్రు గ్రామంలో వేంచేసియున్న శ్రీ షిర్ధి సాయిబాబా వారి 17వ వార్షికోత్సవం సోమవారం జరుగునున్నదని సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు ఆదివారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం ఎనిమిది గంటలకు స్వామివారికి కాగడా హారతి, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచన, అనంతరం పంచామృతాలతో స్వామి వారికి అభిషేకాలు విశేష పూజలు జరుగుతాయి అన్నారు.గం 10లకు భజన కార్యక్రమం, మధ్యాహ్నం గం 11లకుహారతి, సాయంత్రం స్వామి వారి గ్రామోత్సవం జరుగుతుందని తెలిపారు.మధ్యాహ్నం గం 12 లకు దేవస్థానం వద్ద అన్న సమారాధన కార్యక్రమం జరుగుతుందని వారి పేర్కొన్నారు. దేవస్థానం ప్రధాన అర్చకులు బృందావనం విద్యాసాగర్ స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారని వారు పేర్కొన్నారు.



# సీఐ రామ్ నాయక్‌ను ఘనంగా సన్మానించిన కందిమల్ల రాయుడు




**పెన్ పవర్ పామూరు జూలై 7**

సార్వత్రిక ఎన్నికల్లో ఇటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకున్నందుకు కాగా ప్రకాశం జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ చేతుల మీదగా పామురు సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్ నాయక్ ప్రశంసా పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా బొట్లగూడూరు మాజీ సర్పంచ్ కందిమల్ల నాగయ్య కుమారుడు కందిమల్ల రాయుడు మర్యాదపూర్వకంగా కలిసి సిఐ రామ్ నాయక్, శుభాకాంక్షలు తెలియ జేసి అనంతరం శాల్వా కప్పి ఘనంగా బొకే అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కందిమల్ల రాయుడు మిత్ర బృందం పాల్గొన్నారు.

# పొదిలిలో ఘనంగా ఎం ఆర్.పి.ఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు





**పొదిలి, పెన్ పవర్ జూలై 7**

పొదిలిలో ఆదివారం నాడు ఎం ఆర్ పి ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి అలాగే ఎం.ఆర్.పి.ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పుట్టినరోజు కూడా కావడంతో వేడుకలను దళిత సంఘాల నాయకులు ఎంతో అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణంలోని ఏ బి ఎం పాఠశాల వద్ద జెండా ఆవిష్కరణ జరిపారు అలాగే అక్కడున్న బిఆర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్ ల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం దళిత సంఘాల నాయకులు ప్రదర్శనగా వెళ్లి స్థానిక ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ నాయకులు వేల్పుల సురేష్, వేల్పుల నెహెమియా, కరాటపు అశోక్, గాలి ముట్టి నరసింహారావు, ఆదిమూలపు రవి, గంగవరపు నాగులు, జె రాహుల్ దేవ్, పి సాగర్, ఎం బెంజిమెన్, ఠాగూర్, కే ఐజాక్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో తమ్ముడు చేతిలో అన్న మృతి వివరాలు తెలిపిన దర్శి ఎస్ఐ

**దర్శి,పెన్ పవర్ జూలై 7**

దర్శి మండలంలోని రాజంపల్లి గ్రామానికి చెందిన రావులపల్లి ప్రసాద్ అప్పుడప్పుడు మద్యం తాగి ఇంటికి వెళ్లి తల్లితో గొడవ పడుతూ ఉంటాడు,ఆ క్రమంలో తేదీ 6. 7. 2024న రాత్రి సుమారు 10.30 గంటలకు ప్రసాదు మద్యం తాగి తల్లితో గొడవ పడుతూ ఉండగా మృతుడి తమ్ముడైన బాలరాజు క్షణికావేశంలో కోపంతో పక్కనున్న కర్ర తీసుకొని ప్రసాద్ ను తల మీద మూడు సార్లు బలంగా కొట్టడం వలన తలకు బలమైన రక్త గాయాలైనవి, రాజంపల్లి గ్రామం నుండి ఒంగోలు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వచ్చి మృతుడి బంధువులు హాస్పిటల్లో జాయిన్ చేయించారు, అయితే మృతుడు హాస్పిటల్ లో చికిత్స పొందుతూ తేదీ 7.7.2024 తెల్లవారుజామున 3. 46 నిమిషాలకు మృతుడు చనిపోయినట్లు డాక్టర్ గారు నిర్ధారించినారు,ఆ విషయం మీద మృతుడి చెల్లెలు ఫిర్యాదు ఇవ్వగా దర్శి ఎస్ఐ కేసు నమోదు చేసినారు, దర్శి సీఐ షమీముల్లా కేసు దర్యాప్తు చేస్తున్నారు.



# నోటు పుస్తకాలు పంపిణీ



**కందుకూరు పెన్ పవర్, జూలై 6**

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కంచరగుంట నందు చీదెళ్ల చంద్రశేఖర రావు ఆర్థిక సహాయంతో పాఠశాలలోని విద్యార్థులకు 15,000 రూపాయలు విలువగల నోటు పుస్తకాలు ,పెన్నులు, పెన్సిళ్లు వారికి కావలసిన స్టేషనరీ ప్రసాద్ రావు, సుబ్బారెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు డిప్యూటీ డిఈఓ ఎం వి వి ప్రసాద్ రావు, ఎంఈఓ సుబ్బారెడ్డి , ప్రధానోపాధ్యాయుడు వి.వి. రవి , సహోపాధ్యాయుడు ఏ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఉద్యోగస్తులకు శ్రీవిద్య అకాడమీ వారి గొప్ప అవకాశం

**కందుకూరు పెన్ పవర్, జూలై 7**

పట్టణంలో పోస్ట్ ఆఫీస్ సెంటర్ జనార్ధన స్వామి గుడి పక్కన గల శ్రీ విద్య అకాడమీలో టెట్, డీఎస్సీలకు లకు ప్రిపేర్ అయ్యే ప్రైవేటు ఉద్యోగస్తుల కొరకు సాయంత్రం పూట స్పెషల్ బ్యాచ్ ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అపార అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బోధన, డైలీ టెస్టులు, వీక్లీ టెస్టులు, గ్రాండ్ టెస్టులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం బ్యాచ్ వారికి సెలవు దినములలో డే బ్యాచ్ లో ఉచితంగా క్లాసులు వినే అవకాశం కలదు అని తెలిపారు. క్లాసులు ప్రారంభం జూలై 8వ తేదీ సోమవారం నుంచి సాయంత్రం 5.30 నిమిషాలకు ప్రారంభమై డైలీ నిర్వహించబడును అని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ క్రింది ఫోన్ నెంబర్లను 7013274369, 9154103090 సంప్రదించవచ్చునని తెలిపారు.

# మణ్యం చెరువుల రక్షకుడు "విజయ్ చంద్ర"

**చరిత్రలో చెరువులపై ఎమ్మెల్యే సేవలు పదిలం**

**చెరువుల్లో ఆక్రమణలు తొలగించేందుకు ఎమ్మెల్యే చేసిన సేవలు దేశమంతటికి చాటి చెబుతాం**

**పార్వతీపురం ఎమ్మెల్యేను అభినందించిన ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక, రాష్ట్ర అధ్యక్షులు**





**పార్వతీపురం పెన్ పవర్ జులై 7**

పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర చెరువుల్లో ఆక్రమణలు తొలగించేందుకు చేపట్టిన చర్యలు పార్వతీపురం చరిత్రలో శాశ్వతంగా నిలిచి ఉంటాయని, మణ్యం చెరువుల రక్షకుడు "విజయ్ చంద్ర" అని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరిశర్ల మాలతి కృష్ణమూర్తి నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు జాగారపు ఈశ్వరరావు, జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుడు, ఉపాధ్యక్షులు రేజేటి దయామణి, పట్టణ అధ్యక్షులు శిగడాం భాస్కరరావు తదితరులు అన్నారు. పార్వతీపురంలోని ఎమ్మెల్యే స్వగృహంలో ఆదివారం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రను కలిసి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే చెరువుల్లో ఆక్రమణలు తొలగించేందుకు చేపట్టిన చర్యలపై అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రి చేపట్టని నీటి వనరుల పరిరక్షణ చర్యలు చేపట్టి అందరికీ ఆదర్శప్రాయమయ్యారన్నారు. ఇప్పటికే బెంగళూరు, ఢిల్లీతో పాటు ఆంధ్ర ప్రదేశ్ లో పలు ప్రాంతాలలో తాగునీటి కొరత వేధిస్తోందన్నారు. నీటి కొరతకు ప్రధాన కారణం నీటి వనరులైన చెరువులు, గెడ్డలు, కాలువలు తదితరవి ఆక్రమించడమే అన్నారు. వర్షపు నీరు నిల్వ ఉండే చెరువులు, గడ్డలును ఆక్రమించి పక్కాభవనాలు నిర్మించడం వల్ల నీరు నిల్వలేక, జలచక్రం జరగక, ఋతువులు గతి తప్పి ఎండలు అధికమై సకాలంలో వర్షాలు కురవడం లేదన్నారు. భూగర్భ జలాలు అడుగంటి పోయాయన్నారు. పశుపక్ష్యాలు, జలజీవరాసులు కనుమరుగవుతున్నాయన్నారు. ఆ విషయాన్ని అర్థం చేసుకున్న పార్వతీపురం ఎమ్మెల్యే తన తొలి ప్రయత్నం భావితరాలకు భవిష్యత్తు నిచ్చే నీటి వనరులను కాపాడేందుకు కంకణం కట్టుకోవడం అభినందనీయమన్నారు. ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి తరపున వారు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. పార్వతీపురం ఎమ్మెల్యే నీటి వనరుల సంరక్షణలో చేపట్టే చర్యలు దేశమంతటా చాటి చెబుతామన్నారు. ఎమ్మెల్యే విజయ్ చంద్రని ప్రతి పాలకులు, అధికారులు ఆదర్శంగా తీసుకొని నీటి వనలను సంరక్షించాలన్నారు. చెరువులను కబ్జా చేసే దుష్టశక్తులను ధైర్యంగా ఎదిరించే ఎమ్మెల్యే ధైర్యాన్ని వారు అభినందించారు. అలాగే మిగతా చెరువులో ఉన్న కట్టడాలను కబ్జాలను తొలగించెందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భావితరాలకు మనము ఇచ్చేది కేవలం నీటి వనరులేనని వాటిని రక్షించేందుకు తన శాయి శక్తుల శ్రమిస్తానన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన దగ్గరకు వచ్చేవారు పువ్వులు, శాలువలు, పూల బొకేలు వద్దని, పిల్లలకు, వృద్ధులకు, అనాధ మహిళలకు పనికొచ్చే పుస్తకాలు, పెన్నలు, పెన్సిల్లు, దుప్పట్లు, చీరలు తీసుకురమ్మని చెప్పడం ఎమ్మెల్యే మానవత్వానికి నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా వారు కొన్ని చీరలను పేద స్త్రీలకు అందజేయాలంటూ ఎమ్మెల్యే కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# పాదయాత్రకు సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే ఇంటూరి

**ఉలవపాడు పెన్ పవర్, జూలై 7:**

2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి పార్టీల కూటమిగా 164 సీట్ల భారీ విజయాన్ని సాధించిన సందర్భంగా తిరుమల తిరుపతికి పాదయాత్రగా వెళ్తున్న వారికి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సంఘీభావం తెలిపారు. బాపట్ల జిల్లా/ వేమూరు నియోజకవర్గం/ కొల్లూరు మండలం లాక్ సెంటర్ వినాయకుడు గుడి నుండి తిరుమల తిరుపతి దేవస్థానం" వరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి, కొల్లూరు మండల మాజీ ఎంపీపీ డా. కనగాల మధు నాయకత్వంలో 14రోజులు 400 కిలోమీటర్లు చేసే మహాపాదయాత్ర లో 60 మంది కొల్లూరు మండలం నుంచి తిరుపతి వరకు నడుస్తున్నారు. 7వరోజు కందుకూరు నియోజకవర్గం ఉలవపాడు మండలంలో జరిగే మహా పాదయాత్రకు కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని సంఘీభావం



తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు



ఉలవపాడు మండల గుడ్లూరు మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్పొరేట్ పాఠశాలలకు

# దీటుగా విద్యనందించాలి

## చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య



**చీరాల, జూలై 07,పెన్ పవర్ :**

కార్పొరేట్ పాఠశాలలకు దీటు గా, ప్రభుత్వ పాఠశాలల్లో నా ణ్యమైన విద్యను అందించడం ద్వారా, పేద విద్యార్థులు ఉన్న తమైన స్థానాలు అధిరోహిస్తార ని, ఆ దిశగా ఉపాధ్యాయులు అంకిత భావంతో కృషి చేయా లని, చీరాల ఎమ్మెల్యే మద్దు లూరి మాలకొండయ్య (ఎం. ఎం. కొండయ్య)పిలుపు నిచ్చా రు. ఆదివారం రోటరీ హాల్ లో, ఏ ఆర్ ఎమ్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు పావళ్ళ శివ వర ప్రసాద్ ఉద్యోగ విరమణ సన్మాన సభలో, ముఖ్య అతిథి గా ఎమ్మెల్యే కొండయ్య పాల్గొని మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా, నేడు ప్రభుత్వ పా ఠశాలల్లో,విద్యా రంగంలో పెను మార్పులు తెచ్చేందుకు, ప్రభు త్వం సిద్ధంగా ఉందన్నారు. ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పనిచేయాలని, వృత్తి లో తృప్తి చెందేట్టు స్వేచ్ఛగా పని చేసి, మంచి పేరు తెచ్చుకోవాలన్నా రు. ప్రభుత్వ పాఠశాలల మను గడ కోసం, అందరి సలహాలను స్వీకరిస్తున్నామన్నారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉ పాధ్యాయులు చొరవ చూపాల న్నారు. విద్యార్థులకు ఇబ్బందు లు లేకుండా, ప్రభుత్వ పాఠశా లల్లో మౌలిక వసతులు ఏర్పా టు చేస్తామన్నారు. ఉపాధ్యా య రంగంలో వర ప్రసాద్ చేసి న కృషి అభినందనీయమన్నా రు. విద్యార్థులు ఇష్టంతో కష్ట పడి చదివేలా, చదివిన పాఠశా లకు, తల్లిదండ్రులకు, మంచి గుర్తింపు తెచ్చేలా, ఉపాధ్యా యులు విద్యార్థులను ప్రోత్స హించాలని అన్నారు. తల్లి కి వందనం కార్యక్రమాన్ని, ప్ర భుత్వ పాఠశాలల్లో చదివే, విద్యార్థులకి మాత్రమే వర్తింప జేయాలని, పలువురు వక్తలు అభిప్రాయం వ్యక్తం జేశారు. నాడు నేడు పెండింగ్ పనుల నుండి, ఉపాధ్యాయులని మినహాయిస్తూ, సంబంధిత శాఖలకి కేటాయించాలని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లాలని, ఎమ్మెల్యే కొండయ్య ని, పలువురు ఉపా ధ్యాయులు కోరారు. ఇంగ్లీష్ మీడియం తో సమాంతరంగా, తెలుగు మీడియం కూడా కొన సాగించాలని, పలువురు అభి ప్రాయపడ్డారు. అనంతరం వర ప్రసాద్ ని ఘనంగా సన్మానిం చారు. కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్ర అధ్యక్షులు ఎల్. సాయి శ్రీనివాస్, చీరాల మండల వి ద్యాశాఖాధికారి పుల్లెల సుబ్ర హ్మణ్యేశ్వరరావు, ఎస్టీయు జి ల్లా అధ్యక్షులు బడుగు శ్రీనివా స్, కె.ఎర్రయ్య, చల్లా శ్రీనివాస్, ఏఐటీయూసి అధ్యక్షులు ఏ. బాబూరావు, చీరాల మండల, గ్రామీణ శాఖల సభ్యులు తది తరులు పాల్గొన్నారు.

## వాహనదారులు తప్పని సరిగా

# హెల్మెట్ వినియోగించాలి

**– మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్**






**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్ జూలై 7**

వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ను వినియోగించాలని, హెల్మెట్ ధరించకపోవడంతో చాలా మంది రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని, హెల్మెట్ ధరించి వాహనాలు నడపటం వలన ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని న్యాయవాది, మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. ఆదివారం పట్టణంలో హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర, జిల్లా, మండల న్యాయ సేవాధికార సంస్థల ఆధ్వర్యంలో మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, న్యాయమూర్తి కె.భరత్ చంద్ర నేతృత్వంలో హెల్మెట్ వాడకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ వాహనదారులకు హెల్మెట్ వాడకం వలన కలిగే ప్రయోజనాలను వాహనదారులకు వివరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు అచ్చాల అది నర్సారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి తమ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మండ్రు రమేష్ బాబు, నవ కుమార్, పోలీస్ సిబ్బంది, న్యాయ సేవధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు గుడ్లూరులో వైయస్సార్ జయంతి ఉత్సవాలు





**గుడ్లూరు, పెన్ పవర్, జులై 07:**

నేడు అనగా సోమవారం ఉదయం10 గంటలకు మండల కేంద్రమైన గుడ్లూరులో పోలీస్ స్టేషన్ ఎదురుగా గల మాజీ ముఖ్యమంత్రి డా.వైస్.రాజశేఖరరెడ్డి విగ్రహం దగ్గర జయంతి ఉత్సవాలు మాజీ శాసనసభ్యులు మరియు కందుకూరు నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడునని గుడ్లూరు మండల వైసీపీ నాయకులు ఆదివారం తెలిపారు. అనంతరం స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ లో గల రోగులకు పండ్లు పంపిణి చేయడం జరుగుతుందన్నారు. తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున గుడ్లూరు మండలంలోని అన్నీ గ్రామాల ప్రజాప్రతినిధులు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైసీపీ కార్యాలయం తెలియజేసింది.

# ఎం.ఆర్.పీ.ఎస్ జనజాతరకు తరలివెల్లిన నాయకులు.



**గుడ్లూరు, పెన్ పవర్, జులై 07**

దుముడి గ్రామంలో జరగే ఎం.ఆర్.పీ.ఎస్ జనజాతరకు మండలం నుండి గుడ్లూరు మండలాధ్యక్షులు గౌడపేరు దానియేలు మాదిగ ఆధ్వర్యంలో స్వర్ణజిపురం గ్రామం నుంచి జీ.సురేష్, జీ.చైతన్య, పీ.యేసోబు. జీ.వినోద్. జీ.నాగేంద్ర తదితరులు తరలివెళ్లారు.

# ఆర్వో ప్లాంట్ ఏర్పాటు కృషి చేస్తా

## శాసనసభ్యులు ఉగ్ర






**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జులై 7**

పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్లో ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేస్తానని శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక ఇంటిగ్రేటెడ్ హాస్టల్ ను పరిశీలించారు. ఈసందర్భంగా హాస్టల్లో ఉన్న సమస్యలను విద్యార్థినీలను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లో నెలకొని ఉన్న వివిధ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రంగారావు, హాస్టల్ వార్డెన్ జయంతి, తెలుగుదేశం పార్టీ నాయకులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, షరీఫ్, సానికొమ్ము తిరుపతిరెడ్డి, నంబుల వెంకటేశ్వర్లు, యువరాజ్, చీకటి వెంకటసుబ్బయ్య, తమ్మినేని వెంకటరెడ్డి తదితర తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# నిజాయితీ చాటుకున్న ఫ్యాషన్ డిజైనర్ మాధవి



**కందుకూరు పెన్ పవర్, జూలై 7**

వంద రూపాయలు డబ్బుల కోసం మోసాలు చేసే నేటి రోజుల్లో 60 వేల రూపాయల బంగారు చైన్ దొరికితే ఆ చైను పోగొట్టుకున్న వారికి కందుకూరు టి ఆర్ ఆర్ కళాశాల వద్ద ఉన్న ఫ్యాషన్ డిజైనర్ కే మాధవి బంగారు చైనును పర్సును బాధితులకు అందజేసి ఆమె నిజాయితీని చాటుకుంది. వివరాల్లోకి వెళితే చేజర్ల గ్రామానికి చెందిన నెల్లూరు సిటీలో వీఆర్ఏ గా పనిచేస్తున్న కుర్రా శ్రీహరి కందుకూరు టిఆర్ఆర్ కళాశాలలో గ్రూప్ 2 పరీక్షలకు హాజరైన సందర్భంగా తన పర్సును పోగొట్టుకున్నారు. ఆ పర్సు ఫ్యాషన్ డిజైనర్ కే మాధవి వద్దకు శనివారం చేరింది. మధు పెయింట్స్ యజమాని చల్లా మధు సహకారంతో ఆమె వాట్సాప్ గ్రూపులో పెట్టించింది. ఆ విషయం తెలుసుకున్న శ్రీహరి వెంటనే నెల్లూరు నుంచి కందుకూరు వచ్చి మాధవి ఇంటి వద్దకు వెళ్లి ఆ పర్సను చైన్ ను ఆమె చేతుల మీదుగా తీసుకున్నారు. ఫ్యాషన్ డిజైనర్ మాధవికి,ధన్యవాదాలు తెలిపారు.సమాచారం అందజేసిన చల్లా మధు ధన్యవాదాలు తెలిపారు. నేటి రోజుల్లో కూడా ఇలాంటివారు సమాజంలో ఉన్నందుకు ఎంతో సంతోషంగా ఉందని వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు అన్నారు.

# శూన్య మాసాన పండుగలకు శ్రీకారం

## పుట్టింటికి చేరుకున్న కొత్త కోడళ్లు
## శుభకార్యాలకు మాత్రమే బ్రేక్
## ఆషాఢ మాసం ప్రారంభం

**కందుకూరు పెన్ పవర్, జూలై 7**

తెలుగు మాసాల్లో నాల్గోదైన ఆషాఢమాసం శనివారం ప్రారంభమైంది. ఎలాంటి శుభ కార్యాలు తలపెట్టకున్నా.. ఈ మాసానికి అనేక విశష్టతలు ఉన్నాయి. కొత్తగా పెళ్లయిన వధువులు పుట్టింటికి చేరుకుంటారు. కొత్త అల్లుళ్లను అత్తవారింట అడుగు పెట్టనివ్వరు. పూర్వాషాఢ నక్షత్రంలో కూడిన పౌర్ణమి ఉన్న నెలయే ఆషాఢ మాసం. పౌర్ణమి రోజున చంద్రుడు ఉత్తరాషాఢ /పూర్వా షాడ నక్షత్రాల మధ్యలో ఉండడం వల్ల వచ్చే నెలగా తెలియజేస్తారు. ఉత్తరాయణ పుణ్యకాలం పూర్తయి సూర్యుడు మిధునరాశి నుంచి కర్కాటకరాశిలోకి ప్రవేశించడంతో దక్షిణాయణం మొదలవుతుంది. దక్షిణాయణం ప్రారంభమైన మాసం కనుక ఆషాఢం శూన్యమాసం. శూన్య మాసంగా వ్యవహ రించినప్పటికీ ఈ మాసంలో వచ్చే తొలి ఏకాదశితోనే పండగలు ప్రారంభమవుతాయి. జూలై 6న ప్రారంభమైన ఆషాఢం ఆగస్టు 5 తో ముగుస్తుంది.

**శూన్యమాసం...:** ఆషాడంలో వర్షాలు కురుస్తాయని వ్యాధులు ప్రబులుతాయని ఉద్దేశంతో ఎలాంటి శుభకార్యాలు తలపెట్టరు. ఈ మాసంలో వివాహాలు నిశ్చితార్థాలు గృహప్రవేశాలు వేడుకలు నిర్వహించరు. భక్తులు చాతుర్మాస వ్రతాలు ఆచరిస్తారు. పూరి జగన్నాథ రథయాత్ర కుసుమహార జయంతి సంకటహర చతుర్థి వంటి పండుగను ఈ నెలలోనే జరుపుకుంటారు. శుభకార్యాలు నిర్వహించనప్పటికీ ఈ నెలలో దేవతారాధనలు, శక్తి ఆరాధనలు చేస్తారు.

**గోరింట మెరుపులు...:** ఆషాడ మాసంలో మహిళలు గోరింటాకు ధరించడం ఆనవాయితీగా వస్తుంది. గ్రీష్మ రుతువు అనంతరం హర్ష రుతువులో ఆషాడం వస్తుంది ఈ సమయంలో గ్రీష్మ రుతువులు మన శరీరం వేడితో కూడుకుని ఉంటుంది ఆషాడంలో బయట వాతావరణం చల్లబడుతుంది ఈ కారణంగా గోరింటను అరచేతుల్లో ధరిస్తే శరీరంలోని వేడి బయట చల్లబడిన వాతావరణానికి విరుద్ధంగా తయారవుతుంది. చర్మ సమస్యలు కూడా దరిచేరవు. గోరింటాకు శరీరంలో ఉండే వేడిని తగ్గించే శక్తిని కలిగి ఉండడంతో పాటు రోగ నిరోధక శక్తిని కూడా పెంచుతుంది.

**పర్వదినాలు ప్రారంభం...:** ఆషాఢం అనే పదం 'ఆది' అనే సంస్కృత పదం నుంచి పుట్టింది. అది అనగా శక్తి అనే అర్థాన్ని ఇస్తుంది. కావున ఆషాఢంలో దేవతలను పూజించడం పవిత్ర కార్యమని భక్తుల నమ్మిక.





ప్రముఖ పూరీ జగన్నాథుని రథయాత్ర సైతం ఆషాఢంలోనే జరపడం విశేషం. అందుకే ఈ నెలలో ఆలయాలు భక్తులతో రద్దీగా ఉంటాయి. తొలి ఏకాదశి నుంచి పండగలు మొదలవుతాయి. ఆషాఢ శుద్ధ ఏకాదశి రోజున మహావిష్ణువు పాలకడలిపై యోగనిద్రలోకి వెళ్లే సందర్భాన్ని తొలి ఏకాదశిగా వ్యవహరిస్తారు. ఆషాఢ శుద్ధపౌర్ణమి రోజున గురుపౌర్ణమిగా పరిగణిస్తారు.

**మహిళలకు ప్రత్యేకం...**

వింజం ప్రమీల.. ప్రభుత్వ ఉపాధ్యాయురాలు.. వెంకటాద్రిపాలెం.



గోరింటాకు పెట్టుకోవడం మహిళలకు అమితమైన ఇష్టం. మహిళలందరం కలిసి ఆషాఢంలో గోరింటాకు పెట్టుకుంటాం. దీనివల్ల చర్మ సౌందర్యంతో పాటు అనేక ప్రయోజనాలు ఉంటాయి. పూర్వీకుల నుంచి ఈ సంప్రదాయం కొనసాగుతోంది.

**ఆధ్యాత్మికతకు నెలవు...:** లహరి.. కందుకూరు.... ఆషాఢమాసం ఆధ్యాత్మికతకు నెలవు. ఈ మాసంలోనే ప్రత్యేక పర్వదినాలు ప్రారంభ మవుతాయి. తొలి ఏకాదశి పర్వదినాన్ని ఘనంగా జరుపుకొంటాం. ఈ పర్వదినంతోనే పర్వదినాలు ప్రారంభమవుతాయి.

**అత్తారింటి నుంచి పుట్టింటికి...:** కళ్యాణి.. ఉద్యోగి.. కందుకూరు కొత్తగా పెళ్లయిన వధువులు ఆషాఢంలో అత్తారింటి నుంచి పుట్టింటికి వెళ్తారు. ఆషాడంలో అత్తాకోడళు ఒకరినొకరు చూసుకోకూడదని సంప్రదాయబద్ధంగా వస్తోంది. కొత్తగా పెళ్లై అత్తారింట్లో అడుగిడిన అమ్మా యిలు తల్లిదండ్రులపై బెంగతో ఉంటారు. వీరు ఆషా ఢంలో పుట్టింటికి వెళ్లి తోబుట్టువులు, స్నేహితురాళ్లతో కలిసి వేడుకలు జరుపుకుంటారని ప్రతీతి.

## సుబ్బారావు కుటుంబ సభ్యులకు ఇంటూరి పరామర్శ





**కందుకూరు పెన్ పవర్, జూలై 7**

మండలంలోని కోవూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ రైతు అధ్యక్షులు సీనియర్ నాయకులు నాదెళ్ల వెంకట సుబ్బారావు ఇటీవల మరణించారు. ఆదివారం సాయంత్రం కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కోవూరు గ్రామంలో సుబ్బారావు ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యుల పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ సుబ్బారావు మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. సుబ్బారావు పార్టీలో మొదట్నుంచి క్రమశిక్షణ కలిగిన నాయకుడని అన్నారు. సుబ్బారావు కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు కోవూరు గ్రామ పార్టీ అధ్యక్షులు చుంచు హరిబాబు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నాదెళ్ల వెంకట రమణయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

58,59

ఆర్వో ప్లాంట్ ఏర్పాటు కృషి చేస్తా : శాసనసభ్యులు ఉగ్ర

**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జూలై 7**

పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్లో ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేస్తానని శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక ఇంటిగ్రేటెడ్ హాస్టల్ ను పరిశీలించారు. ఈసందర్భంగా హాస్టల్లో ఉన్న సమస్యలను విద్యార్థినీలను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లో నెలకొని ఉన్న వివిధ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు.





కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రంగారావు, హాస్టల్ వార్డెన్ జయంతి, తెలుగుదేశం పార్టీ నాయకులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, షరీఫ్, సానికొమ్ము తిరుపతిరెడ్డి, నంబుల వెంకటేశ్వర్లు, యువరాజ్, చీకటి వెంకటసుబ్బయ్య, తమ్మినేని వెంకటరెడ్డి తదితర తెలుగుదేశం పార్టీ

# చిన్న కోర్సు -పెద్ద అవకాశాలు








**కందుకూరు పెన్ పవర్, జూలై 7:**

డిప్లొమా మూడేళ్ల చిన్న కోర్సు అయినా ఉద్యోగం-ఉన్నత చదువుల్లో భారీ అవకాశాలుంటాయని ఎన్నారై మల్టీ నేషనల్ కంపెనీ సిటిఓ క్రిష్ణమోహన్ పేర్కొన్నారు. కోర్సు పూర్తి చేసుకుని సర్టిఫికెట్ చేతికి తీసుకోగానే పలు కంపెనీలు ఉద్యోగ అవకాశాలివ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఫస్ట్ ఇయర్ డిప్లొమా విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఉన్నత విద్య పట్ల ఆసక్తి ఉంటే మూడేళ్లలోనే బీ.టెక్ డిగ్రీ పూర్తి చేసుకొని పీ.జీ కోర్సులకు వెళ్ళే అవకాశం కూడా ఉందన్నారు. బీ.టెక్ విద్యార్థుల్లాగానే ఇతర దేశాల్లో ఎమ్మెస్ చేయవచ్చన్నారు. కరస్పాండెంట్ కంచర్ల రామయ్య మాట్లాడుతూ డిప్లొమా అంటే సమాజంలో చిన్న చూపు ఉందని బృహత్తర అవకాశాలున్నాయన్నారు. ఇదే కాలేజీలో డిప్లొమా చేసిన విద్యార్థులు కొంతమంది చెన్నై, బెంగుళూరు, హైదరాబాద్ లాంటి మహా నగరాల్లో ఎం ఎన్ సి లలో లక్షలాది రూపాయల వేతనాలతో ఉద్యోగాలు చేస్తున్నారని అయన వెల్లడించారు. "ముందు చూపు " కలిగినవారు మహోన్నతంగా వెలుగొందుతారని చిన్న కథతో వివరించారు. టెక్నికల్ డైరక్టరు డా!! కంచర్ల విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ తక్కువ వ్యవధిలో బంగారు భవితకు మార్గదర్శిని డిప్లొమా కోర్సు అని చెప్పారు. ఉద్యోగం, ఉపాధి, ఉన్నత విద్యకు అవకాశాలున్న కోర్సును ఎంపిక చేసుకున్న విద్యార్థులను డాక్టర్ విజయ్ అభినందించారు. ప్రిన్సిపాల్ డా!! సి. హెచ్. రవి కుమార్ మాట్లాడుతూ నవరత్న, మినీరత్న, పబ్లిక్ సెక్టార్ రంగాల్లో డిప్లొమా పూర్తి చేసిన విద్యార్థులకు పుష్కలంగా ఉన్నాయన్నారు. కాలేజీ అకాడమిక్స్ ఇన్ చార్జి మీరావలి, డిప్లొమా ఇన్చార్జులు గురు శేషు, సులోచనలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శుభకార్యములో పాల్గొన్న ఇంటూరి







**కందుకూరు పెన్ పవర్, జూలై 7:**

కందుకూరు పట్టణం 6వ వార్డులో షేక్ కరిముల్లా, ముస్తఫా కుమారుడు కుమార్తెల అకికా ఫంక్షన్ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, నియోజకవర్గ ఐటీడీపి అధ్యక్షులు షేక్ మున్న, వార్డు నాయకులు పఠాన్ షౌకత్, పఠాన్ మస్తాన్, మద్దుల నరేంద్ర, రమేష్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# సవడారెడ్డి జీవితం యువతకు ఆదర్శం కావాలి -వీరారెడ్డి

**సింగరాయకొండ పెన్ పవర్, జూలై 7**

కుర్రా సవాడారెడ్డి 27వ వర్ధంతి సింగరాయకొండ మండలం పాకాల గ్రామంలో ఆదివారం జి బాలకోటయ్య అధ్యక్షతన జరిగింది. సవాడారెడ్డి చిత్రపటానికి సీనియర్ నాయకులు గొల్లపోతు స్వాములు, మాకా అంకయ్య పూలమాల వేశారు. ఈ వర్ధంతి సభకు ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె వీరారెడ్డి మాట్లాడుతూ సవాడారెడ్డి కందుకూరు, కొండేపి నియోజకవర్గాలలో భారత కమ్యూనిస్టు పారీని గ్రామ గ్రామాన విస్తరించటంలో ఎంతో కృషి చేసారు. ఆనాడు మంత్రిగా, శాసనసభ్యులుగా ఉన్న చెంచురామానాయుడు, రోశపనాయుడు మరికొందరు భూస్వాములు ఆక్రమించిన బంజరు భూములు, ఏటిపోరంబోకు భూములు పేదలకు దక్కేవరకు పోరాడి సాధించిన ధీరుడు. పాకాల ఉప్పుకోటారు, ఫారెస్టు భూములు పేదలకు పంచారు. సింగరాయకొండ, కందుకూరు, ఉలవపాడు, చాకిచర్ల, చాగొల్లు, సకవరం, మాలపాడు, భోగనంపాడు, నెన్నూరుపాడు, ఉప్పలదిన్నె



జరుగుమల్లి, చింతలపాలెం అనేక గ్రామాలలో ఇండ్ల స్థలాలు, భూములు కొరకు సాగిన పోరాటాలకు నాయకత్వం వహించి సాధించారు. వ్యవసాయకార్మికసంఘం జిల్లా అధ్యక్షులుగా, సిపిఐ కందుకూరు తాలూకా కార్యదర్శిగా అనేక భాధ్యతలు నిర్వహించి జిల్లాలో జరిగిన అనేక భూపోరాటాలతో పేదలకు భూములు దక్కేలాచేశారు. 27సంవత్సరాల నుండి నిరంతరంగా సవాడారెడ్డి వర్ధంతి కార్యక్రమాలు ప్రజలు జరుపుకొంటున్నారంటే వారి పోరాట స్ఫూర్తి నేటితరానికి ఆదర్శం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కొండేపి మండల కార్యదర్శి ఆర్ లక్ష్మి,సుబ్బారావు,కృపారావు, రమేష్, వెంకటేశ్వర్లు, భూలక్ష్మి, సుశీల, వెంకటసుబ్బమ్మ మొదలగువారు పాల్గొన్నారు.

## ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను

### పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు

**స్టాఫ్ రిపోర్టర్ పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 7**

అల్లూరి జిల్లా పాడేరు నియోజకవర్గ ఎమ్మెల్యే మత్స్య రాస విశ్వేశ్వర రాజు ఎమ్మెల్యే గా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొదటిసారిగా తన స్వగ్రామమైన జి.మాడుగుల మండలం కిల్లం కోట గ్రామానికి ఆదివారం రావటం జరిగింది. గ్రామంలో అతనికి సాదర స్వాగతం లభించింది.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 46-130-1535, Plot No :51, Beside B.V. Subbaiah School, Pernamitta, Ongole -523225, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 46-130-1535, Plot No :51, Beside B.V. Subbaiah School, Pernamitta, Ongole, Andhrapradesh-523225, And Published at H.NO: 46-130-1535, Plot No :51, Beside B.V. Subbaiah School, Pernamitta, Ongole, Andhrapradesh-523225, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com